**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28.06.2018.**

# బైకు ట్యాంక్ కవర్‌లో పెట్టిన నగదు దొంగతనానికి పాల్పడిన నిందితురాలు అరెస్ట్

***ఆమె వద్దనుండి దొంగతనానికి పాల్పడిన రూ.52 వేలు నగదు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.28.06.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, ఏలూరు రోడ్డు, విజయటాకీస్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక మహిళను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి దుర్గాపురం కే.జి.ఎన్ బిర్యానీ పాయింట్ సమీపంలో ఒకవ్యక్తి డబ్బులు కల కవర్‌ను బైకు ట్యాంక్ కవర్‌లో పెట్టి బిర్యానీ పాయింట్‌కు వెళ్ళి తిరిగి వచ్చేలోపు అదే హోటల్‌లో పనిచేస్తున్న ఆమె అది గమనించి ఎవరూ చూడకుండా బైకువద్దకు వెళ్ళి డబ్బులు కల్గిన కవర్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితురాలిని అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి రూ.52 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితురాలు</u>**

1) విజయవాడ, దుర్గాపురానికి చెందిన బత్తుల శ్రీదేవి(26)

విచారణలో..పై నిందితురాలు దుర్గాపురం కే.జి.ఎన్ బిర్యానీ పాయింట్‌లో తన భర్తతో పాటు పని చేస్తుంది. ది.11.06.2018వ తేది సాయంత్రం 8 గంటల సమయంలో ఒకవ్యక్తి బిర్యానీ పాయింట్‌కు బైకుపై వచ్చి తన చేతులోని డబ్బులుకల కవర్‌ను బైకు ట్యాంక్ కవర్‌లో పెట్టి బిర్యానీ పాయింట్‌లోకి వెళ్ళడం గమనించిన పై నిందితురాలు ఎవరూ చూడకుండా ఆ నగదును దొంగలించాలనే ఉద్దేశ్యంతో బైకువద్దకు వెళ్ళి డబ్బులు కల్గిన కవర్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.28.06.18న విజయవాడ, ఏలూరు రోడ్డు, విజయటాకీస్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న బత్తుల శ్రీదేవి(26)ను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి రూ.52 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--